# 7

# వెయ్యేండ్ల పరిపాలన

ఎంత నిశ్చయంగా ప్రభువు పరలోకానికి ఆరోహణుడయ్యారో, అంత నిశ్చయంగా ఆయన తిరిగి వస్తారు (యోహాను 14:3; అపో. 1:11). ఆయన తిరిగి వచ్చినప్పుడు ఏమి జరుగుతుంది? వెయ్యేండ్ల పరిపాలన, క్రీస్తు వెయ్యేండ్ల పాలన చేసేది ఏమైనా ఉంటుందా? వెయ్యేండ్లు అనడంలో, అక్షరార్థమైనదా లేక అలంకారమైన కాలమా? రాజ్యాలను జయించే రాజుగా బయలుదేరి ఒక రాజ్యాన్ని ఏర్పాటు చేసికొని, యెరూషలేములో వెయ్యి సంవత్సరాలు దావీదు సింహాసనం మీద కూర్చిండి ఆయన ఏలుబడి చేస్తారా? యూదులు ఆయనను నిరాకరించినందున, దేవుని రాజ్యానికి బదులు క్రీస్తు సంఘాన్ని ఏర్పాటు చేసి వెళ్లారా?

వెయ్యేండ్ల పరిపాలన అనే అంశాన్ని గూర్చి ఎక్కువ చర్చకు దారితీసిన లేఖన భాగం ప్రకటన 20:1-10:

> మరియు పెద్ద సంకెళ్లను చేత పట్టుకొని అగాధము యొక్క తాళపు చెవిగల యొక దేవదూత పరలోకమునుండి దిగివచ్చుట చూచితిని. అతడు ఆది సర్పమును, అనగా అపవాదియు సాతానును అను ఘటసర్పమును పట్టుకొని వెయ్యి సంవత్సరములు వానిని బంధించి అగాధములో పడవేసి, ఆ వెయ్యి సంవత్సరములు గడచువరకు ఇక జనములను మోసపరచకుండునట్లు అగాధమును మూసి దానికి ముద్రవేసెను; అటు పిమ్మట వాడు కొంత కాలమునకు విడిచిపెట్టబడవలెను.
>
> అంతట సింహాసనములను చూచితిని; వాటిమీద ఆసీనులై యుండువారికి విమర్శచేయుటకు అధికారము ఇయ్యబడెను. మరియు క్రూరమృగమునకైనను దాని ప్రతిమకైనను నమస్కారముచేయక, తమ నొసళ్లయందుగాని చేతులయందు గాని దాని ముద్ర వేయించు కొనని వారిని, యేసు విషయమై తామిచ్చిన సాక్ష్యము నిమిత్తమును దేవుని వాక్యము నిమిత్తమును శిరచ్ఛేదనము చేయబడినవారి ఆత్మలను చూచితిని. వారు బ్రదికినవారై వెయ్యి సంవత్సరములు క్రీస్తుతో కూడ రాజ్యము చేసిరి. ఆ వెయ్యి సంవత్సరములు గడచువరకు కడమ మృతులు బ్రదుకలేదు; ఇదియే మొదటి పునరుత్థానము. ఈ మొదటి పునరుత్థానములో పాలుగలవారు ధన్యులును పరిశుద్ధులునై యుందురు. ఇట్టివారి మీద రెండవ మరణమునకు అధికారము లేదు; వీరు దేవునికి క్రీస్తుకును యాజకులై క్రీస్తుతో కూడ వెయ్యి సంవత్సరములు రాజ్యము చేయుదురు.
>
> వెయ్యి సంవత్సరములు గడిచిన తరువాత సాతాను తానున్న చెరలోనుండి విడిపింపబడును. భూమి నలుదిశలయందుండు జనములను, లెక్కకు సముద్రపు ఇసుకవలె ఉన్న గోగు మాగోగు అనువారిని మోసపరచి వారిని యుద్ధమునకు పోగుచేయుటకై వాడు బయలుదేరును. వారు భూమియందంతట వ్యాపించి, పరిశుద్ధుల శిబిరమును ప్రియమైన పట్టణమును ముట్టడి వేయగా పరలోకమునుండి అగ్ని దిగి వచ్చి వారిని దహించెను. వారిని మోసపరచిన అపవాది అగ్ని గంధకములు గల గుండములో పడవేయబడెను. అచ్చట ఆ క్రూర మృగమును అబద్ధ ప్రవక్తయు ఉన్నారు; వారు యుగయుగములు రాత్రింబగళ్లు బాధింపబడుదురు.

నిశ్చయంగా, ఈ లేఖన భాగంలో వెయ్యేండ్ల పరిపాలన ప్రస్తావించబడింది, అయితే ఆ వెయ్యేండ్ల పరిపాలన ఏది? అది ఎక్కడ ఎప్పుడు జరుగుతుంది? ఆ వెయ్యేండ్ల కాలంలో పరిపాలించేవారెవరు? ఈ వెయ్యేండ్ల పాలన అక్షరార్థమా లేక అలంకారమా?

ఈ ప్రధానమైన ప్రశ్నలకు సంబంధించి, వీటిలో ప్రతి ఒక్కదానిపై అనేక అభిప్రాయాలు చెప్పబడ్డాయి. ఈ వెయ్యేండ్లకు సంబంధించి చరిత్రకాల క్రమాన్ని ఆయా విధాలుగా సూచించింది: (1) పోస్టు మిలేనియమ్ ("పోస్టు") అనేది ముందు తగిలింపబడింది, అంటే "తరువాత" అని అర్థం, (2) ఎమిలినియం (ఎ ముందు తగిలించబడింది అంటే "కాదు"), (3) ప్రిమిలేనియం ("ప్రి" అంటే "ముందు" అనేది ముందు తగిలింపబడింది).

*(Postmillennialism)* పోస్టుమిలేనియలిజం అనేది భావన ప్రకారం వెయ్యేండ్లు అనేది క్రైస్తవ యుగానికి అలంకార రూపమని, యిందులో క్రీస్తు ప్రభువు ప్రస్తుతం ఏలుతున్నాడని, ఆయన రాక, మృతుల పునరుత్థానం, చివరి తీర్పు అనేవాటితో యిది అంతమౌతుంది. దీన్ని గూర్చి కొందరికి వేరు అభిప్రాయముంటుంది. వెయ్యేండ్లనేది శాంతి మరియు/లేక నీతి దీర్ఘకాలముండే కాలానికి గురుతు అని కొందరు నమ్ముతారు. ఇది క్రైస్తవ యుగంలో భాగమని, ఈ కాలాంతంలో క్రీస్తు రాకడ వస్తుందని వీరి నమ్మకం.

*(Amillennialism)* ఎ మిలినియలిజం అనేదానిలో, సంపూర్ణతకు "వెయ్యి సంవత్సరాలకు" గురుతుగా ఉంటుందని, అది అక్షరార్థమైన వెయ్యేండ్ల పరిపాలన కాదనే భావన ఉంది. Postmillennialists వలెనే వీరు కూడ క్రీస్తు రెండవ రాకడ, పునరుత్థానము, మరియు అంత్య తీర్పు అనేవాటిని నమ్ముతారు.

*(Premillennialism)* ప్రిమిలేనియలిజం అంటే, క్రీస్తు భూమిమీదికి వచ్చి యెరూషలేములో దావీదు సింహాసనమునందు కూర్చుండి – సాధారణమైన పునరుత్థానానికిని తీర్పు దినానికిని ముందు – వెయ్యేండ్లు పరిపాలన చేస్తారనేది. ఈ సిద్ధాంతాన్ని నమ్మేవారు సయితం క్రీస్తు రెండవ రాకడకు సంబంధించి వేర్వేరు అభిప్రాయాలు కలిగియున్నారు. అయితే వీరందరు రెండు పునరుత్థానాలను నమ్ముతారు. "వెయ్యేండ్లకు" ముందు నీతిమంతులైన మృతులు లేస్తారని, "వెయ్యేండ్ల" తరువాత దుష్టులైన నీతిమంతులు లేస్తారని వీరందరు నమ్ముతారు. వీరిలో డిస్‌పెన్‌శేషనిష్టులు మాత్రం, ప్రవచనాలన్ని సంఘానికి కాక, భౌతిక ఇశ్రాయేలీయులకే చెందుతాయంటారు, గాని దేవుని ఇశ్రాయేలును వారు పట్టించుకోరు.

## ప్రకటన 20:1-10 ఏమీ చెప్పడం లేదు

ప్రకటన 20:1–10ని జాగ్రత్తగా చదివినట్టయితే, ప్రిమిలీనియల్ భావాలు ఈ లేఖనంలో కన్పించవని తెలుతుంది:

(1) క్రీస్తు భూమిమీదికి వస్తారని అది తెలుపుటలేదు. ఆయన రాక ఈ లేఖన భాగపు ఆలోచన కాదు.

(2) క్రీస్తు భూమిమీద ఏలుబడిచేస్తారని యిది చెప్పుటలేదు. ఏలుబడి చేయు

చోటు అందు ప్రస్తావించబడలేదు.

(3) క్రీస్తు వెయ్యి సంవత్సరాలు ఏలుబడి చేస్తారని కూడ యిది చెప్పలేదు. కేవలం పరిశుద్ధుల ఏలుబడి కాలం మాత్రమే అది ప్రస్తావించింది.

(4) హత సాక్షులైన పరిశుద్ధుల పాలన భూసంబంధమైనదైనట్టు అది చెప్పుటలేదు. ఇది ప్రిమిలేనియలిష్టుచే ఊహించబడింది.

(5) క్రీస్తు రాకడను గూర్చి అది అసలు ప్రస్తావించనేలేదు. ఇది కూడా ఊహించబడిందే.

(6) క్రీస్తు రెండవ రాకడ తరువాత వెయ్యేండ్ల పరిపాలన అని ఇది చెప్పలేదు. ఊహించబడిందే.

(7) క్రీస్తు యెరూషలేములో పాలించునని అది చెప్పనే లేదు. యెరూషలేము ప్రస్తావనకే రాలేదు.

(8) క్రీస్తు దావీదు సింహాసనమందు ఏలుబడి చేస్తాడని అది చెప్పలేదు, దావీదు సింహాసనమే ప్రస్తావనకు రాలేదు.

(9) క్రీస్తు సింహాసనాన్ని గూర్చిన ప్రస్తావన కూడా లేదు. అందులో క్రీస్తు సింహాసనం లేదు. పరిశుద్ధులు యిక అణచబడరని సూచించడానికిని సింహాసనమందు ఆసీనులంటే, మనుష్యుల మధ్య గౌరవింపబడిన నాయకులనియు, క్రీస్తు సేవకులని గుర్తింపబడతారనే దానికి సూచన. ఆత్మ సంబంధమైన భావంలో, ఆయనతో కూడా వారు వెయ్యేండ్లు పరిపాలిస్తారు, వారు అక్షరార్థమైన, భూసంబంధమైన సింహాసనాల మీద కూర్చుండి ఏలుబడిచేయరు.

(10) పరిశుద్ధులు శరీర పునరుత్థానం గలవారైయున్నట్టు అది సూచించలేదు. వారి ఆత్మలు మాత్రమే అందు ప్రస్తావించబడ్డాయి.

(11) మృతులైన నీతిమంతులందరు క్రీస్తుతో ఏలినట్టు యిది చెప్పలేదు. హత సాక్షులైన పరిశుద్ధులే ఏలినట్టు చెప్పబడింది.

(12) హార్ మెగిద్దో యుద్ధాన్ని గూర్చిన ప్రస్తావనే యిక్కడ లేదు. పరిశుద్ధుల శిబిరమునకు విరోధంగా యుద్ధం చేయబూని అపవాదిని నిరోధించడానికి దేవుడు ఆకాశం నుండి అగ్ని కురిపించుతాడు. ప్రకటన 16:16 సయితం, యుద్ధం నిజంగా జరిగినట్టు చెప్పలేదు. సైన్యాలు కేవలం అక్కడ కూడాయని మాత్రమే ప్రస్తావించబడింది: "హెబ్రీ భాషలో హార్ మెగిద్దోనను, చోటుకు వారిని పోగుచేసెను."

క్రూరమృగమునకు నమస్కరింపక హతసాక్షులైనవారి ఆత్మలను గూర్చి ఈ లేఖన భాగము మాట్లాడుతుంది (4 వ.). క్రీస్తుతో కూడ వెయ్యి సంవత్సరాలు రాజ్యం చేసినట్టు చెప్పబడినవారు వీరే. క్రీస్తు ఎంతకాలం ఏలుబడి చేస్తారన్న సంగతి యిక్కడ ప్రస్తావించబడలేదు – ఆయనతో ఆ హతసాక్షులు ఎంతకాలం ఏలుబడి చేశారన్న సంగతి మాత్రమే యిక్కడ చెప్పబడింది. మా బంధువు మా యింటిలో రెండు సంవత్సరాలు మాతో ఉన్నాడని నేను నా స్నేహితునితో చెప్పవచ్చు. ఈ ప్రతిపాదనను బట్టి, మా బంధువు మాయింట ఎంతకాలమున్నాడో తెలిసికొంటాడు. అంతేగాని, దాన్నిబట్టి నేను ఎంతకాలం ఆ యింట నివసిస్తున్నానో అతడు ఎరిగే అవకాశం లేదు. క్రీస్తు ప్రభువు పరిపాలనను గూర్చియు అదే

సత్యం. క్రీస్తు కనీసం ఒక వెయ్యి సంవత్సరాలైనా ఏలుబడి చేస్తూ ఉండాలి, అంతకు తక్కువలేదు. అయితే ఆయన పరిపాలన వెయ్యియేండ్లేయని పరిమితం చేయబడదు. ఈ లేఖన భాగానికి సంబంధించినంత మట్టుకు ఆయన ఏలుబడి వేల సంవత్సరాలుగా ఉండవచ్చు, ప్రకటన 20 నుండి, హతసాక్షులైన పరిశుద్ధుల ఏలుబడిని గూర్చి మాత్రమే మనం ఎరుగవచ్చు, క్రీస్తు ఏలుబడి ఎంత కాలమో తెలిసికొనే అవకాశం లేదు.

## లేఖనాలు ఏమి చెప్పుతున్నాయి

ప్రకటన గురుతుల భాష అధికంగా ఉపయోగిస్తున్నందున, లేఖనములయందు, అక్షరార్థమైన భాగాల ఉపదేశంతో ఈ గ్రంథ వ్యాఖ్యానం పొందిక కలిగియుండాలి. ప్రకటన 20 యొక్క వ్యాఖ్యానం బైబిలు తేటైన ఉపదేశంతో పొందిక లేకయున్నట్టయితే, ఆ వ్యాఖ్యానం తప్పైయుంటుంది. గనుక, "క్రీస్తు ఏలుబడిని గూర్చి బైబిలు ఏమి బోధిస్తుంది అని అడుగుదాం?"

*రోమా రాజుల కాలంలో దేవుని రాజ్యం స్థాపింపబడుతుందని ప్రవచనం ముందుగా సూచించింది* (దానియేలు 2:44). నెబుకద్నెజరు కలలోని నాలుగు రాజ్యాలు: బబులోను, మాదీయ – పారశీకము, గ్రీసు, రోమా అనేవి. పాదములు వేళ్లు – యినుము, మట్టితో మిళితమైనట్టు కలలో కన్పించాయి. ఆ కలకు దానియేలు భాష్యం చెప్పిన దాన్నిబట్టి, ఆ రాజ్యం ఒక విషయంలో బలముగాను, ఒక విషయములో నీరసముగాను ఉంది (దానియేలు 2:42). మనుష్య జాతులు మిళితములై యినుము మట్టితో అతుకనట్టు వారు "ఒకరితో ఒకరు పొసగకయుందురు" (దానియేలు 2:43). ఇది రోమా సామ్రాజ్యము యొక్క సరియైన వర్ణన. రోమా చక్రవర్తుల కాలంలో దేవుని రాజ్యము స్థాపింపబడుతుందనే సందేశం అందు గుప్తమైయుంది.

*రోమా రాజుల కాలంలో అది స్థాపింపబడుతుందనే దానియందు రానుండిన రాజ్యం కొరకైన సిద్ధపాటు జరిగిందని గుప్తం చేయబడింది. రోము అధికారంలో* ఉన్నప్పుడు, క్రీస్తు భూలోక నివాసిగా ఉంటూ, "–కాలము సంపూర్ణమైనది, దేవుని రాజ్యము సమీపించియున్నది" అని ప్రకటన చేశారు (మార్కు 1:15). "కాలము సంపూర్ణమైన"దని ప్రభువు ప్రకటించడంలో, ప్రవక్తలచే సూచింపబడిన కాలమంతా గడిచిపోయింది, దేవుని రాజ్యము వచ్చే కాలము ఆసన్నమయ్యిందని సూచించడ మయ్యింది. దేవుని రాజ్యము సమీపించినట్టు బాప్తిస్మమిచ్చు యోహాను కూడ ప్రకటించాడు (మత్తయి 3:2). రాజ్యము సమీపమైయున్నట్టు ప్రభువు తన పంద్రెండుగురికిని (మత్తయి 10:7), డెబ్బదిమందికిని (లూకా 10:9, 11) తెలిపారు. దేవుని రాజ్యము బలముతో వచ్చుట చూచువరకు తన శ్రోతలలో కొందరు మరణించరని ప్రభువు తెలిపారు (మార్కు 9:1). రోమా రాజుల కాలంలో దేవుని రాజ్యం స్థాపింపబడక పోయినట్టయితే, దానియేలు, బాప్తిస్మమిచ్చు యోహాను, ప్రభువైన యేసు, పంద్రెండుగురు, డెబ్బదిమంది – అంతా అబద్ధప్రవక్తలై ఉండేవారే (ద్వితీయో. 18:22). వీరందరు అబద్ధ ప్రవక్తల క్రింద లెక్కింపబడియుండనట్టయితే, క్రైస్తవ్యమంతా పనికిమాలినదై మన యోచనకు సహా అపాత్రమైనదైయుండేది.

క్రీస్తు తొలి రాక విఫలమైందని విర్ణంచేదేదైనా – అంటే, వాగ్దానం చేసినట్టు ఆరోహణుడైన క్రీస్తు తన సింహాసనము మీద కూర్చుండినట్టుగా, ఆయన శిష్యులు ప్రకటించినది జరిగియుండక పోతే – అది తప్పైయుండాలి. ఆయన మొదటిలోనే తప్పిపోయినట్టయితే, రెండవసారి వచ్చినప్పుడు జయిస్తాడని మనం ఎందుకు నిరీక్షించాలి?

*పరలోకమందును భూమిమీదను సర్వాధికారమియ్యబడినట్టు దేవుని కుడి పార్శ్వమునకు హెచ్చింపబడిన దానితో క్రీస్తు పరిపాలన ఆరంభమయ్యింది వాస్తవం.*[1] శాశ్వత రాజ్యమును పొందునట్టు మనుష్య కుమారుడు మహావృద్ధుడుగా వాని సన్నిధిని ప్రవేశించినట్టి దానియేలు ప్రవచనం నెరవేర్చబడింది (దానియేలు 7:13, 14) "రాజు కుమారుడొకడు రాజ్యము సంపాదించుకొని మరల రావలెనని దూరదేశమునకు ప్రయాణమై" పోయినట్టు ప్రభువు చెప్పిన ఉపమానం ఆయనకు వర్తించినదిగా ఉంది (లూకా 19:12–15). క్రీస్తు వెళ్లినప్పుడు, తన రాజ్యాన్ని పొందడానికి వెళ్లారు.

ప్రకృతి సంబంధమైన రాజ్యంమీద క్రీస్తు ఏలుబడి చేస్తాడని నిరీక్షించినవారికి ఆయన రాజ్య స్వభావము తెలియదనే చెప్పాలి. తన రాజ్యము ఈ లోకసంబంధమైనది కాదని క్రీస్తు తెలిపారు (యోహాను 18:36). ఆయన ఏలుబడి భూసంబంధమైనది కానందున అది పరలోక సంబంధమైనదై యుండితీరాలి.

"తన సింహాసనము పై ఆయన యాజకుడైయుంటాడని" క్రీస్తును గూర్చి జెకర్యా ప్రవచించాడు (జెకర్యా 6:13). "ఈయన భూమిమీద ఉన్నయెడల యాజకుడై యుండడు" అని హెబ్రీ. 8:4 అంటుంది, ఆయన భూమిపై యాజకుడైయుండని యెడల, ఆయన భూమిపై ఏలుబడి చేయడు – ఎందుకంటే సింహాసనముపై ఆయన యాజకుడై యుంటాడని ప్రవచనం అంటుంది; గనుక, ఆయన పరలోక సింహాసనమునుండియే పాలించగలడు. ఆయన ఆరోహణమైన స్థలము పరలోకం, అక్కడనుండి ఆయన పాలించాలి (1 పేతురు 3:22).

దేవుని రాజ్యము భూసంబంధమైన భోజనమును పానమును కాదు గాని, నీతియు, సమాధానమును, పరిశుద్ధాత్మయందలి ఆనందమునైయున్నట్టు పౌలు రాశాడు (రోమా 14:17), విరోధ భావముగల జంతువులు సమాధానంతో కలిసి జీవిస్తున్నట్టు అలంకార రూపంలో ప్రవచనమందు చిత్రింపబడ్డాయి (యెషయా 11:6, 7). రాజ్యముగా, నీతినిమిత్తము హింసింపబడువారికి అది చెందుతుంది (మత్తయి 5:10).

ప్రపంచ వ్యాప్తమైన యుద్ధంతో అది ప్రారంభమయ్యే రాజ్యం కాదు అయితే ఆవ గింజలా అది చిన్నగా ఆరంభమౌతుంది, ముద్దలోని పులిపిండివలె నెమ్మదిగా అది వ్యాపిస్తుంది (మత్తయి 13:31–33). మిలిటరి ఆయుధాలు కాదు, దేవుని వాక్యంచేత అది విస్తరించుతూ ఎదుగుతూ ఉంటుంది (మత్తయి 13:19; లూకా 8:11). అది వ్యాపించే మార్గం యిదే, ఎందుకంటే, అది మానవ హృదయాల్లో దేవుని ఏలుబడి, భూసంబంధమైన ప్రభుత్వం ద్వారా పనిచేసే దేవుని ఏలుబడి కాదు. "దేవుని రాజ్యము ప్రత్యక్షంగా రాదు. ఎందుకనగా ఇదిగో దేవుని రాజ్యము మీ మధ్యనే యున్నది గనుక, ఇదిగో యిక్కడనని, అదిగో అక్కడనని చెప్పవీలుపడదు" (లూకా 17:20, 21; NIV).

కొలస్సయులకు పౌలు రాసేటప్పటికి దేవుని రాజ్యముంది. అంధకారసంబంధమైన

అధికారమునుండి క్రైస్తవులను విడుదలచేసి తాను ప్రేమించిన తన కుమారుని రాజ్య నివాసులనుగా దేవుడు చేసినట్టు అతడు తెలిపాడు (కొలస్సీ. 1:13). క్రీస్తు రాజ్యం ఉండక పోయినట్లయితే, యిది సాధ్యమయ్యేది కాదు. తండ్రియైన దేవుడు తప్ప సమస్తమును క్రీస్తు పాదముల క్రింద పెట్టబడినట్టు అతడు తెలిపాడు (1 కొరింథీ. 15:26–28). ప్రస్తుతం, క్రైస్తవ యుగంలో, క్రీస్తు రాజ్య పౌరులుగా అయ్యే మార్గం మనకుంది (యోహాను 3:3–5), ఈ రాజ్యము పరలోకము, భూలోకము అంతటికి వ్యాపించియుంది (మత్తయి 28:18).

క్రీస్తు ప్రభువు తిరిగివచ్చినప్పుడు, ఆయన తిరిగి రాజ్యపాలన చేయరు, ఎందుకంటే నేడు ఆయన తన రాజ్యపాలన చేస్తూనే ఉన్నారు (1 కొరింథీ. 15:27). ఆయన తిరిగి వచ్చినప్పుడు, ఆయన మృతులను లేపుతారు, తన పరిపాలనను అంతం చేస్తారు. మరియు అంతవరకు తాను ఏలుచుండిన రాజ్యాన్ని క్రీస్తు ప్రభువు తన తండ్రియైన దేవునికి తిరిగి అప్పగిస్తారు (1 కొరింథీ. 15:22–28).

నేడు క్రీస్తు పరలోకమందును భూమిమీదను ఏలికయైయున్నారని లేఖనాలు తేటగా బోధిస్తున్నాయి. ఆయన తిరిగి వచ్చేవరకు రాజ్యపాలన చేయుచుండవలెను; అప్పుడు అంతం వస్తుంది (1 కొరింథీ. 15:24–27). క్రీస్తువారి ప్రస్తుతపు ఏలుబడి, మరి యింకొక వెయ్యి సంవత్సరాలు భూమిమీద ఏలునట్లు చేయదు. క్రీస్తు భూమిమీదికి తిరిగి వచ్చి వెయ్యి సంవత్సరాలు రాజ్యపాలన చేస్తారని బైబిలు ఎక్కడను బోధించలేదు. ఆయన పునరుత్థానుడై, తన తండ్రియొద్దకు తేజోమయుడై వెళ్లినప్పటినుండి ఆయన ఏలుబడి లేక రాజ్యపాలన ఆరంభమయ్యింది. ఈలాటి అనేకమైన లేఖన భాగాల ఉపదేశాన్ని ఉల్లంఘించే ఏ ఊహాగానమైనా, వ్యాఖ్యానమైనా తప్పక తప్పైయుండాలి.

## ప్రకటన 20:1-10 బోధించేదేమి?

ప్రకటన 20:1–10లో ఉన్న ప్రతిదీ ఏమైయుందో మనం నిశ్చయంగా చెప్పలేక పోయినా, ఆ లేఖనం ఏమి చెప్పడం లేదో మనం నిశ్చయంగా ఎరుగగలం. యెరూషలేములో అక్షరార్థమైన సింహాసనముపై భూలోకమందు క్రీస్తు ఏలుబడి చేయడానికి వస్తారని అది చెప్పడం లేదు.

ఈ లేఖన భాగం సూచనల రూపంలోనే గాని అక్షరార్థంగా వ్యాఖ్యానించ కూడదనేది విదితమైయుంది. ఆత్మ రూపంగల అపవాదిని అక్షరార్థమైన సంకెళ్లను తాళమును ఎలా బంధించగలుగుతాయి? ఆత్మలు అక్షరార్థమైన సింహాసనాల మీద కూర్చుంటాయా? ప్రకటన గ్రంథమంతా గురుతుల భాషలో కూరుకుపోయింది. అలా ఉండగా, ఈ అధ్యాయం మాత్రమే దానికి మినహాయింపుగా ఎందుకు భావించాలి?

ప్రకటన ముందునుండే (6:9–11) ఈ లేఖన భాగంలోని భావము విప్పారు కుంటానికి సిద్ధమైయుండవచ్చు. అక్కడ బలిపీఠము క్రిందనున్న ఆత్మలే, 20:4కు వచ్చేసరికి సింహాసనములపై ఉన్నట్టు చెప్పబడ్డాయి. (అదే గుంపు). తమ రక్తానికి ప్రతిదండన జరగడానికి ఎంతకాలం పట్టుతుందని వారు అడిగారు (6:10). ఇది జరుగకముందు,

వారు యింకా కొంతకాలం విశ్రమించాలని చెప్పబడ్డారు (6:11). వారి రక్తాన్నిబట్టి దానికి ప్రతిదండన జరుగుతుంది (19:1, 2). భూరాజులనేలు ఆ మహా గొప్ప పట్టణమైన (17:18) బబులోను కూలిపోతుంది (18:2). అది పరిశుద్ధుల రక్తముతో మత్తిల్లింది (17:5, 6, 18). అలా పరిశుద్ధులను హింసించిన మహా పట్టణము (17:15). వాస్తవంగా రోము (17:9, 18) కూలిపోయిన తరువాత, క్రైస్తవులు ఎదురుచూడగలిగేది ఏమైయుంటుంది? 20వ అధ్యాయం బదులిస్తుంది. అపవాది దీర్ఘమైన కాలం బంధింప బడతాడు. అణచబడి "బలిపీఠం క్రింద ఉండడానికి బదులు," పరిశుద్ధులు "సింహాసనముల" మీద కూర్చుండి ఏలుతూ ఉంటారు.

సాతానును బంధించడమంటే అర్థమేమి? తాను విడిపింపబడడానికి వ్యతిరేకమైనదే బంధింపబడడమంటే, విడిపింపబడినతోడనే, వాడు జనములను పోగుచేసి పరిశుద్ధుల శిబిరములకు వ్యతిరేకంగా వారిని తెస్తాడు (20:7–9). వాడు బంధించబడ్డాడు, అంటే – వాడు బంధింపబడక ముందు చేసినట్టు – పరిశుద్ధులను హింసించడానికి వెయ్యి సంవత్సరాలు – దీర్ఘకాలము జనములను వాడు తీసికొని రాలేడు.

వెయ్యి సంవత్సరాలనే దీర్ఘకాలమునకు గురుతైయుండవచ్చు. "వేయికొండల మీదనున్న పశువులన్నియు దేవునివే" (కీర్తన. 50:10). దేవుని ఆవరణములో ఒక దినము గడుపుట "వెయ్యి దినములకంటె శ్రేష్ఠము" (కీర్తన. 84:10). నిశ్చయముగా, ఈ లేఖనములలో "వెయ్యి" అనేది కేవలం ఎక్కువ సంఖ్యకు సూచనగా ఉంది. అలాటప్పుడు 20:2–7లో "వెయ్యి" అనేది అక్షరార్థంగా తీసికొనడంలో – అందులో ప్రత్యేకించి గురుతులతో నింపబడిన గ్రంథంలోని వెయ్యిని అక్షరార్థంగా తీసికొనడంలో – ఏమి తార్కిక వివేచన ఉంది?

హతసాక్షులైనవారి ఆత్మలు "సింహాసనాలపై" ఉన్నాయంటే, దీర్ఘకాలం వారు దేనికై నిలిచారో అది సజీవమై విజయవంతమైనదైయుంది. వారు "బలిపీఠముక్రింద" ఉన్నంతవరకు, అంటే "ఇంక కొంచెము కాలము" తమ తోటి క్రైస్తవులు చంపబడుతూ ఉంటారు (6:11). వారికి "సింహాసనాలు" యివ్వబడ్డాయంటే (20:4), "యింకను కొంచెము కాలము" అనేది అంతరించి, పరిశుద్ధులను దేశవ్యాప్తంగా చంపడం ఆగిపోయి, వెయ్యి సంవత్సరాలు విశ్రాంతి ఆరంభమయ్యింది.

ఈ లేఖన భాగంలో *ezesan*[2] అనే గ్రీకు పదానికి "lived" జీవించిరి అని అర్థం. "బ్రదికినవారై" అనేది క్రియావాచక కాలానికి న్యాయం చేయదు సరిగదా, సందర్భానికి కూడ తగినదైయుండదు. ఈ కారాణాన్ని బట్టి, ఈ ఆత్మలు అక్షరార్థంగా "బ్రదికినవారై" అని చెప్పడానికి వీలుండదు. అయినా, "బలిపీఠము క్రింద" (6:9, 10), యిదే గుంపు "జీవించియున్నట్టు," స్పృహతో ఉన్నట్టు యోహాను సూచించాడు.

తాను క్రైస్తవుడు కాకముందు తన జీవితాన్ని సూచించడానికి పౌలు అదే పదాన్ని క్రియావాచక కాలాన్ని ఉపయోగించాడు. "పరిసయ్యుడనుగా జీవించుచుంటిని" అని అతడు చెప్పాడు (అపొ. 26:5). పరిసయ్యుడుగా అతడు ప్రాణం పోసుకున్నాడని ప్రతి పాదనలోని అర్థం కాదు; కాని, క్రైస్తవుడు కాకముందు అతడు "జీవించిన" విధానమది అని దాని అర్థం. హతసాక్షుల పరంపరలో క్రైస్తవ్యం మృతిచెందడానికి బదులు, క్రైస్తవుల

రక్తమునకు ప్రతిదండన చేయబడుతుంది. క్రైస్తవ సమాజము "జీవించి ఏలుబడి చేస్తుంది" – దీర్ఘకాలము క్రీస్తుతో కూడ (ప్రకటన 20:4) వారు జీవించి పాలించారు. "మొదటి పునరుత్థానములో" పాలుగలవారు (ప్రకటన 20:5), జయించి క్రీస్తుతో కూడ వెయ్యి సంవత్సరాలు పాలించువారు. ఇశ్రాయేలు దేశము లయమైనట్టు కన్పించినా, దేవుడు దానిని మరల జీవించునట్టు చేసిన విధముగానే (యెహెజ్కేలు 37:1–14), క్రైస్తవ్యాన్ని కూడ ఆయన జీవింప చేయగలవాడు. హింసింపబడిన పరిశుద్ధులు, వారి విశ్వాసం ఉనికిలో లేనంతగా హింసింపబడినట్టు భయపడినా, వారి హింసను నడిపించిన రోము లయమైన తరువాత కూడా దీర్ఘకాలము – సమాధానముతో జీవించి క్రీస్తుతో ఏలుదురు.

ఈ హింసను పురికొల్పినవాడైన సాతాను, పరిమితిచేయబడినవాడైయుండగా, ఆ పట్టణం యొక్క పతనంతో పరిశుద్ధుల రక్తానికి ప్రతిదండన జరుగుతుంది. జాతీయ హింసాకాండ అనే అలలు లేకుండ క్రైస్తవ్యం దీర్ఘకాలం జీవించుతుంది. ఆ తరువాత, సాతాను, కొంచెము కాలం విడిచిపెట్టబడతాడు. హింస అనే అలలచేత దేశములను సాతాను మరోసారి నడిపించ ప్రయత్నిస్తాడు; అయితే, వానిని అగ్నిగుండములో పడవేయుటచేత దేవుడు వాని ప్రయత్నాలను అడ్డుకుంటాడు (20:3, 7–10).

"రెండవ మరణము" (20:6) అనేది – మరో మరణం వెంట వచ్చే రెండవ పునరుత్థానమును గుప్తం చేయదు. "రెండవ మరణము" అనేది "అగ్నిగుండములో" శిక్షకు సూచనయైయుంది (20:14). మొదటి మరణము భౌతిక మరణము, రెండవ మరణము, అగ్నిగుండములో వేయబడడం.

## ముగింపు

భవిష్యత్తులో భూమిపై క్రీస్తు వెయ్యేండ్ల పాలన చేస్తారు అనేదానికి బదులు, ఆయన నేడు తన రాజ్యాన్ని పరలోకంనుండి పాలిస్తున్నారని, ఆ పాలన పరలోకానికి భూమియంతటికి విస్తరించియుంటుందని బైబిలు బోధిస్తుంది. రాజైన యేసు, తన పరలోక సింహాసనముమీద ఆశీనులై, తన తండ్రియొద్దకు ఆరోహణమైన నాటినుండి ఏలుబడి చేస్తూనే ఉన్నారు. ఆయన మరల వచ్చునప్పుడు, భూమిమీద వెయ్యేండ్లు పాలించడానికి దిగిరారు, కాని, తన ప్రస్తుతపు ఏలుబడిని అంతమొందించడానికి వస్తారు. ఈ భావాన్ని వ్యతిరేకించే ఏ వ్యాఖ్యానమైనా, సూచనల భాషను తప్పుగా వ్యాఖ్యానించడమును అక్షరార్థమైన లేఖన భాగాలను వ్యతిరేకించడమునై ఉంది.

---

సూచనలు

[1]మత్తయి 28:18; అపొ. 2:33, 34; 5:31; రోమా 8:34; ఎఫెసీ. 1:20–23; హెబ్రీ. 1:3; 1 పేతురు 3:22లను చూడు. [2]*Ezesan* is an indicative, aorist, active verb from the root *zao*. It is translated "lived" (KJV, RSV) and "came to life" (NIV, NASB).